


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

20 మార్చి ,2025 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## ప్రభుత్వానికి రైతుల

# ఉసురు తగులుతుంది



**పెనపహాడ్–నవభూమి:** ఎండిపోయిన పొలాల రైతుల ఉసురు సీఎం రేవంతరెడ్డికి తప్పక తగులుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బతండా గ్రామంలో రైతు లూనావత అనిల్‌కు చెందిన ఏడు ఎకరాల వరి పొలం, రత్యాతండాకు చెందిన భూక్యా లింగ్యా రెండు ఎకరాల వరి పొలం పూర్తిగా ఎండిపోవడంతో ఆయన మంగళవారం వాటిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంతరెడ్డి ఎన్నికల ముందు 420హామీలు, ఆరుగ్యారెంటీ పథకాలు ఇస్తామని చెప్పి ప్రజలను మాయ చేసి గద్దెపై కూర్చుని ఇప్పుడు వాటిని అమలుపరచడంలో విఫలమయ్యారని తెలిపారు. కాళేశ్వరం, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల నుం చి సాగునీరు అందించడంలో ప్రభుత్వం అసమర్థత గా వ్యవహరించడంతో వేలాదిఎకరాలు ఎండిపోయి రైతులు తలలు పట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు ఇవ్వకపోగా, రుణమాఫీ చేయకపోగా, సన్నధాన్యానికి బోనస్ అందించక, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలకు మోసపోయిన రైతుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక లా తయారైందన్నారు. రేవంతరెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కంటే కేసీఆర్ ప్రభుత్వమే బాగుందని ప్రజలు పునరాలోచనలో పడ్డారని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో పెనపహాడ్‌తో పాటు మోతె, చివ్వెంల, ఆత్మకూరు(ఎస్), సూర్యాపేటరూరల్ మండలాల్లోని గ్రామాల్లో ఏగ్రామం వెళ్లినా ఎండిపోయిన పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. పెట్టుబడి వచ్చే పరిస్థితి లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని తెలిపారు.

అసెంబ్లీలో ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే తనను సస్పెండ్ చేశారన్నా రు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న సీఎం రేవంతరెడ్డి ప్రభుత్వం పాలకులను బట్టలు ఊడదీసి కొట్టే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపగాని వెం కటనారాయణగౌడ్, నిమ్మల శ్రీనివాసగౌడ్, నెమ్మాది బిక్షం,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, వెన్న సీతారాంరెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు, తూ ముల ఇంద్రసేనరావు, ఊరుకొండ రాధాకృష్ణ, బిట్టు నాగేశ్వర్‌రావు, కొండేటి సుధాకర్, ఫరుద్దీన, జ్యోతినాయక్, సైదానాయక్, రవీందర్‌నాయక్, కృష్ణ, శ్రీను, గోపి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**భువనగిరి–నవభూమి:** ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తాగునీరు, పన్ను వసూళ్లు, ఎల్ఆర్ఎసపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారుల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇళ్లకు సంబంధించి ఎల్–1, ఎల్–2, ఎల్–3 జాబితాలోని వివరాలను పునఃపరిశీలించి అర్హులైన పేదలకు అందేలా కృషి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. చేతి పంపులు, బోరు బావుల మరమ్మత్తులు చేయాలని, అవసరమైతే బోరు బావుల తవ్వకం చేపట్టాలని, అద్దె బోర్లను తీసుకోవడంపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇంటి పన్నుల వసూలులో నిర్లక్ష్యం వహించవద్దని, లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఎంపికైన ఇళ్లకు మార్కింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మిగిలిన లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల పరిశీలనకు సంబంధించిన నివేదికలను అందజేయాలని ఆదేశించారు. కలెక్టర్ సుమారు నాలుగు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయ్‌సింగ్, హౌసింగ్ డిప్యూటీ ఈఈ నాగేశ్వరరావు, ఎం.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని

# అడ్డుకుంటాం

◆ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:**–ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆయన అధ్యక్షతన జరిగిన మాలల ఆత్మగౌరవ సభలో రేవంత్ రెడ్డి సర్కార్ పై విరుచుకుపడ్డారు. అశాస్త్రీయంగా చేసిన వర్గీకరణ బిల్లును అడ్డుకుంటామన్నారు.రాష్ట్రంలో మాలలు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్నారన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్ర వెళ్ళిపోయిన మాలలను కూడా తెలంగాణలో చూపించే విధంగా 2011 జనాభా లెక్కలను ప్రాతి ప్రతికగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు కేవలం సూచన మాత్రమే చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించడం అన్యాయమన్నారు. శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టేముందు ఎస్సీ జాతీయ కమిషన్, పార్లమెంటు ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఆమోదిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాన్ని చూసైనా రేవంత్ రెడ్డి సోయి తెచ్చుకోవాలన్నారు. మాలల ఆత్మగౌరవం దెబ్బతీనేలా వర్గీకరణకు ఆమోదం తెలిపిన కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో బొంద పెడతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పైన సుప్రీంకోర్టులో కేసు వేసి న్యాయపోరాటం చేస్తామన్నారు. దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందేందుకే అగ్రవర్ణ పార్టీలు వర్గీకరణకు మద్దతు తెలిపారన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా బొప్పాని నగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేశారు. సమావేశంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, సీనియర్ నాయకులు కోడిరెక్క షౌరి, చిక్కుడు గుండాల అధ్యక్షులు రాజకుమార్, లక్ష్మణ్, జాతీయ అధ్యక్షులు పున్నమ్మలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడో వర్ధంతి



## రైతు భరోసా, రైతు రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలి

### జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి చెక్క దయాకర్ రెడ్డి





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 19** 15 నెలలు గడుస్తున్న రైతులకు అందాల్సిన రైతు భరోసా రుణమాఫీ ఇంకా అందకుండా రైతులను ఇబ్బందులకు ప్రభుత్వం గురి చేస్తుందని వెంటనే చెల్లించాలని జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి చెక్క దయాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పురపాలక కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రెండవ మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులకు కావలసిన నిధులు కేటాయించిన టెండర్లను పిలిచి రైతులకుసాగునీరు వెంటనే అందించాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూస్తున్న రైతులకు రైతు భరోసా వెంటనే చెల్లించాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సురకంటి సాయిరెడ్డి ,అధ్యక్షులుగా కంటే శ్రీశైలం ప్రధాన కార్యదర్శిగా సంఘం గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గౌడ సుదర్శన్ ,మండల కార్యదర్శి గోడల భూషణ్, మండల మాజీ కార్యదర్శి పబ్బు యాదయ్య, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, నాయకులు చింతకుంట్ల బుచ్చిరెడ్డి, గుర్ర బాలయ్య, జక్కి నరసింహ, కొమ్ము బాల నరసింహ, నూనె సాయిలు, కుందారం బసవయ్య, మేకల మల్లారెడ్డి, సత్యనారాయణ, కలిమి పాండు ,తదితరులు ఉన్నారు

## ఉన్నత ఫలితాలతోనే ఉజ్వల భవిష్యత్తు

### పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 19** పురపాలక కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల వార్షికోత్సవంతో పాటు ఎస్ఎస్సి విద్యార్థుల వీడ్కోలు సమావేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక ఉత్సవాలు ఆటపాటలతో పాటు విద్యార్థుల సంబంధించి వకృత పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన అందించడంతోపాటు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థినిలు కృషి పట్టుదల క్రమశిక్షణ అంకిత భావం ద్వారానే విద్యార్థులు తమ అనుకూల అనుకున్న రంగాలలో విజయం సాధిస్తారని ఆయన తెలిపారు . విద్యార్థులు ఇక్కడ నేర్పించిన భావాలతో మరింత ఉన్నత స్థాయిలో పెద్ద కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నరసింహారావు, అచ్చయ్య,అనిత,రమాదేవి,అంజయ్య,బ్రహ్మచారి,కోటయ్య, తదితరులు ఉన్నారు.



### తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

# కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడో వర్ధంతి

**గరిడేపల్లి నవభూమి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులర్పిస్తున్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య గారు మరియు ఐద్వాజిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం గారు భారతదేశానికి సమాజ మార్పులలో మహిళల హక్కుల పరిరక్షణలో అగ్రగామిగానిలిచిన మన మల్లు స్వరాజ్యం గారు సమాజానికి చేసిన సేవలకు అందరి మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారు చిన్నతనంలోనే ఆమెకు సమాజసేవ పట్ల నిబద్ధత ఏర్పడింది పేదల హక్కులు కాపాడటమే కాకుండా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అంతం చేసేందుకు ఎంతో కృషి చేశారు వారు చేసిన ఉద్యమాలు నిర్వహించిన పోరాటాలు యువత కోసం చేసిన కార్యాలు మన అందరికీ మార్గదర్శకంగా నిలిచాయి ప్రతి మహిళా ప్రతి పేదవాడు సమాజంలో సమాన హక్కుల పొందాలని ఆమె ఎప్పటికప్పుడు చెప్పేవారు ఆమె చేసిన కృషి వల్ల ఈ సమాజంలో మార్పులు మొదలయ్యాయి మల్లు స్వరాజ్యం గారి పని పోరాటాలు మన వంతు బాధ్యతలు గుర్తుచేస్తాయి ఈరోజు ఆమెను స్మరించుకుంటూ ఆమె చూపిన మార్గంలో మనమందరము నడుచుకుంటూ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆశిస్తున్నాము అని



అన్నారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శిలు సుందరి వీరరాఘవయ్య బొల్లెపల్లి శ్రీనివాసు ఎల్లావుల నారాయణ ఆవుల సైదులు జుట్టు కొండ మట్టయ్య భూతం నాగరాజు పాలేలి జంగయ్య బంగారు శీను సుందరి సత్య మేరీగా శ్రీను పిడమర్తి సైదులు దొంతకాని లక్ష్మయ్య జుట్టుకొండ రమేషు పెండెం శేఖరు భూతం సరిత జుట్టుకొండ సుశీల గుండు లింగమ్మ పాలేలి వీరమ్మ బండారు జ్యోతి ఎల్లావుల పిచ్చమ్మ పాలెల్లి భూషమ్మ గూడెపు శీను రావుల గురవయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

### మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేయాలి


# వర్ధంతి సభలో నేతలు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం చేసిన ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభ నిర్వహించారు ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు. ఆయుధాన్ని చేత పట్టి పీడిత ప్రజల కోసం ఉద్యమాలు నడిపి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. రజాకాలను దొరలకు, భూస్వాములకు ఆనాడే దడ పుట్టించి వీరవనితగా నిలిచారని చెప్పారు. నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలకు పునాదివేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని కోరారు. ప్రజా పునాది బలపడినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగినప్పుడే మల్లు స్వరాజ్యంకు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరీ శశిధర్ రెడ్డి, రేమిడల పరశు రాములు, పోలేబొయిన వరలక్ష్మి, గాదె పద్మ, ఆయూబ్, స్వరాజ్యం మనవడు మల్లు వంశీ రెడ్డి, నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, గోవర్దనా, లక్ష్మీ నారాయణ, కోటి రెడ్డి, అరుణ, బీబమ్మ, కరిమున్నిసా బేగం, పిల్లుట్ల సైదులు, కోడిరెక్క మల్లయ్య, కౌసల్య, కరీం, వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నూనె ప్రేమలత కు రూ.33,000, బి చిన్న రాములు రూ,, 25,000 లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మంద శేఖర్, గురువారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, మంద సైదులు, మంద లలిత, పోలే రవి, మంద మట్టయ్య, మట్టయ్య, మచ్చ నాగరాజు పాల్గొన్నారు



## నేడు జరిగే సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయండి

### మాజీ ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి



**సూర్యాపేట నవభూమి:** నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయండి అని మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించే బహిరంగ సభలో సమర భేరి మ్రోగించనున్న అధినేత కేసీఆర్ సభను విజయవంతం చేయడానికి నేడు సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు జమ్మలమూడి నారాయణ రావు,మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మండల నాయకులు దొంగల లక్ష్మీ నారాయణ, జిల్లా బోసుబాబు, అన్నెం అంజి రెడ్డి, షేక్ రఫీ, కాకుమాను కోటిరెడ్డి, పాముల గోపీనాథ్, పెరుమాళ్ళ ప్రభాకర్,కిరణ్ చౌదరి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మరణించి ఇతరులకు కంటి చూపు ప్రదానం నేత్రదానం అభినందనీయం

### డైమండ్ శ్రీనివాస్

**మిర్యాలగూడ నవభూమి, -** తమ కుటుంబ సభ్యుడు మరణించిన బాధలోనూ నేత్రదానం చేసి ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘటన మిర్యాలగూడ, నల్లగొండలలో జరిగింది. మిర్యాలగూడ పట్టణం రవీంద్రనగర్ కు చెందిన మూడవత్ నాగు(34) బుధవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో ప్రాణాలను కోల్పోయారు. మరణానంతరం వారి కుటుంబ సభ్యులను డైమండ్ నేత్రనిధి ఐ బ్యాంకు టెక్నీషియన్ బచ్చలకూర రమేష్ కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలను సేకరించారు. ఐ డైమండ్ నేత్రనిధి చైర్మన్ లయన్ మాశెట్టి శ్రీనివాస్ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి నేత్రదానం గురించి వారికి నచ్చ జెప్పారు. ఇద్దరు అంధులకు చూపునిచ్చే అవకాశం ఉంటుందని చైతన్య పరచడంతో నెత్రాలను తీసి వెంటనే డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంకు హైదరాబాద్ కు పంపించారు. ఈ నెల 18న నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన దుదిమెట్ల లక్ష్మయ్య (65) నేత్రాలను కూడ డైమండ్ ఐ బ్యాంక్ వారు తీశారు.నేత్రదానం మహాదానమని ముందుకు వచ్చినందుకు కుటుంబ సభ్యులకు డైమండ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ సభ్యులు మరణించిన బాధలోనూ ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సదుద్దేశ్యంతో నేత్రదానానికి ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు.



# ఉద్యమాలే మాకు ఉగ్గుపాలు

**మిర్యాలగూడ నవభూమి,** అమ్మకు పిల్లలే మొదటి ప్రాధాన్యం. వారి ఆలనాపాలనలోనే పెరుగుతారు. కానీ మా అమ్మకు సమాజంలోని ప్రతీ వర్గం సమానం. వారి కష్టాలను తీర్చడమే ఆమె లక్ష్యంగా పనిచేసేవారు. నాన్న జైల్లో ఉండగా కూడా ఆమె మమ్మల్ని వదిలి ఉద్యమాల బాట పట్టేవారు. ఊర్లో వారు మమ్మల్ని చూసుకునేవారు. తెలియకుండా ఆమె మాకు ఉగ్గుపాలతోనే ఉద్యమాలను నేర్పింది, కష్టాలను, ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవడం ఆమె నుంచి స్ఫూర్తిగా తీసుకున్నవే. కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ.. ఆమెను చూసే మేము రాటుదేలామంటుంటున్నారు కమ్యూనిస్టు నాయకురాలు, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం వారసులు. నేడు స్వరాజ్యం మూడో వర్ధంతి సందర్భంగా ఆమెతో అనుబంధాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.కమ్యూనిస్టు దారిలో ఆమే స్ఫూర్తి అమ్మ ఆయుధం పట్టి రజాకార్లకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం నడిపినట్టే వ్యవసాయం అంతే శ్రద్ధతో చేసేది. తుపాకిని గురిపెట్టి శత్రు శిబిరంపై దాడి చేయడంలో వ్యూహాలు పన్నినట్టే క్షేత్రంలో విత్తనాలు నాటి పంట దిగుబడి వచ్చేవరకు మహిళా రైతుగా ఎంతో శ్రమతో సాగు చేసేది. ఆమె స్ఫూర్తితోనే నేటికీ కమ్యూనిస్టు బాటలో నడుస్తున్నమంటున్నారు మల్లు స్వరాజ్యం పెద్దకుమారుడు మల్లు గౌతంరెడ్డి. అమ్మతో ఆయన అనుబంధం ఆయన మాటల్లోనే...నాకు ఊహ తెలిసే నాటికి 1953-54లో సూర్యాపేట పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోని రాయినిపాలెంలో గుడిసెలోనే మా నివాసం. ఆ ప్రాంతానికి మూసీ ప్రాజెక్టు ద్వారా సాగునీటి అవకాశం ఉండటంతో కర్విరాలకొత్తగూడెంలో అమ్మమ్మ చొక్కమ్మ ఇచ్చిన ఆస్థిని విక్రయించి రాయినిపాలెంలో భూమి కొనుగోలు చేశారు. 1962లో భారత, చైనా యుద్ధం సమయంలో దేశంలో కమ్యూనిస్టులను అరెస్ట్ చేస్తుండటంతో నాన్న మల్లు వెంకటనర్సింహారెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు. అమ్మ వ్యవసాయ కూలీలతో కలిసి పొలం పనులకు వెళ్లేది. రాత్రి సమయాల్లో నీటి కోసం గస్తీ కాసేది. పోలీసులు ఇంటిపై దాడి చేసి పశువులు ఎత్తుకపోకుండా పక్కవారి కొట్టాల్లో కట్టేసేది. పంట రాశులు దోచకుండా ఇతరుల కళ్లాల్లో పోసి గడ్డితో కప్పేఏది. నిద్రాహారాలు మాని రాతిక్రి రాత్రే ఈ పనులన్నీ తోటివారి సహకారంతో చేసేది. ఆమెను చూసి ఏ పనినైనా దీక్షతో చేయాలని చూసి నేర్చుకున్నాం.కథలు కథలుగా చెప్పేవారు తెలంగాణ ఉద్యమంలో గెరిల్లా శిక్షణ తీసుకుని అనేక సమస్యలను ఆమె ఎదుర్కొన్న తీరు, శత్రువుల కళ్లుకప్పి తప్పుకున్న ఘటనలు, తమ వారిని రక్షించుకునేందుకు పన్నిన మిలిటరీ వ్యూహాల గురించి మా ఇంటికి వచ్చే పార్టీ సీనియర్ నేతలు చెబుతుంటే వినేవాళ్లం. అజ్ఞాతంలో ఉన్నప్పుడు ఆస్తమా వచ్చి పడిపోతే ఆమెను వెంట తీసుకపోలేక మిగతా దళసభ్యులు వదిలేసి వెళితే రెండు రోజులకు కోలుకుని తిరిగి వచ్చినట్లు చెబుతుండేవారు. మరో సందర్భంలో స్వరాజ్యం ఓ ఇంటిలో ఉందని రజాకార్ల సేనలు ఊరును చట్టుముడితే గౌడ ఇంటిలో తలదాచుకున్న అమ్మను ఇంటి ఇల్లాలు కల్లుకుండ నెత్తినపెట్టి కొత్త కోడలుగా పోలీసులకు చెప్పి ఊరు దాటించిందట. ఉద్యమంలో నాయకురాలిగా వ్యవసాయంలో కూలీగా పనిచేసిన అమ్మ నన్ను, నా తోబుట్టువులను అంతే ఆప్యాయంగా చూసుకున్నారు. అమ్మ, నాన్న కుటుంబంతో కలిసి లేనప్పుడు ఊరంతా అమ్మానాన్నలై మమ్ములను ఆదుకున్నరు. అమ్మ మరణించేనాటికి ఆలిండియా మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు.అమ్మ పోరాటం, మానవత్వం పోరాటం, మానవత్వం, కష్టపడే తత్వం అమ్మ నాకు నేర్పినబాట. ఎటువంటి కష్టాన్నైనా ఎదుర్కొవాలనే మనోధైర్యాన్ని కల్పించింది. అమ్మ ఉద్యమంలో పనిచేస్తుండగా అనేకమార్లు పోలీసులు, భూస్వాముల నిర్భంధాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అజ్ఞాత జీవితంలోనూ, తిరిగి బహిరంగ ఉద్యమాల్లో పాల్గొంటూ అన్ని సమయాల్లోనూ తను చేయాల్సిన పనిపై తప్ప ఎదురయ్యే కష్టాల గురించి ఆలోచించేది కాదు. అమ్మ పోరాటంలో ఉంటే ఊరు జనమంతా మాకు చుట్టాలై ఆదరించేవారు. తీవ్ర నిర్భంద సమయాల్లో మా టీచర్స్ కూడా మమ్ముల్ని వారింటిలోనే ఉంచుకుని స్కూల్‌కు తీసుకవెళ్లేవారు. మా కోసమే మీ తల్లిదండ్రులు పోరాడుతున్నారని పేద వర్గాల ప్రజలు మా ఆలనాపాలనా చూసేవారు. ప్రజల కోసం పనిచేసే నాయకులంటే నాడు



ప్రజలకు అంత ప్రేమవుండేది. నేటి నాయకులపై ప్రజల్లో అభిమానం కొరవడుతోంది. నాడు పోలీసులు ఊరిమీదకు వచ్చారంటే ఊరంతా ఏకతాటిపైకి వచ్చేది. శిస్తు పేరుతో జప్తులకు వస్తే ప్రజలంతా ఏకమై ఎదురుతిరిగేవారు. చిన్న పిల్లలమైన మేము ఆ పరిస్థితులతో రాటుదేలాం. నాకు పెళ్లైయే నాటికి అమ్మ ఎమ్మెల్యేగా ఎన్నికైంది. అమ్మ మరణించేంత వరకు ఉద్యమాలతోనే నడిచింది. రైతు, కార్మిక, మహిళా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహించింది. ఉద్యమంలోనూ ఎందరికో తల్లిగా సేవలందించింది. తోటి వారికి సహాయ సహకారాలు అందించడానికి అమ్మే స్ఫూర్తి పాదూరి కరుణ, మల్లు స్వరాజ్యం కుమార్తె అత్త కాదు..అమ్మే ఆమె స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి: కోడలు మల్లు లక్ష్మి మల్లు స్వరాజ్యం నాకు అత్త అయినా అమ్మలాగే చూసుకుంది. ఆమె తన ముగ్గురి పిల్లలతో పాటు నన్ను బాగా చూసుకున్నారు. 1988లో ఆమె కుమారుడు నాగార్జునరెడ్డితో హైదరాబాద్‌లో పెళ్లి జరిగింది. అప్పటి నుంచి మావద్ద ఆమె ఉంటోంది. అత్తలా కాకుండా అమ్మతో ఉన్న అనుబంధం మా ఇద్దరి మధ్య ఉంది.రాయినిగూడెం, నల్లగొండ, హైదరాబాద్‌లలో కలిసి 35ఏళ్లుగా కలిసి ఉన్నాం. ఆమె ధైర్యం, గంభీరత్వంతో భయపడేదాన్ని. పెళ్లి చేసుకున్న తర్వాత అమాయకంగా ఉండేదాణ్ణి. 2006లో గ్రామ సర్పంచగా ఎన్నికైనప్పుడు 'అమ్మ' నవల చదవమని ఇచ్చారు. అదేవిధంగా పేపర్లలో వచ్చే ఎడిటోరియల్స్ చదవాలని చెప్పేది. అవి చదివితే దేశ రాజకీయాలపై ఆసక్తి పెరుగుతోందని చెప్పేవారు. ఇంటర్ వరకే చదువుకున్న నన్ను లైబ్రరీసైన్స కోర్సులో చేర్పించింది. అప్పట్లో ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేకపోవడంతో ఆమెకు వచ్చే తెలంగాణ స్వాంతంత్రసమరయోధురాలు పెన్షనతో నన్ను చదివించింది. పాత ఎమ్మెల్యే కోర్టర్స్‌లో ఉండి చదువుకున్నా.ఉద్యోగం చేయాలని వారి కోరిక నేను ఉద్యోగం చేయాలని ఆమె కోరిక. టైప్ లోయర్, హైయర్ నేర్పించారు. కోర్టులో జాబ్ కోసం ప్రయత్నించినా రాలేదు. మామ డిగ్రీ పూర్తి చేసి లా చేయాలని చెప్పారు. జనాలకు ఎంతో ఉపయోగపడుతోందని చెప్పడంతో లా పూర్తి చేశా. నా భర్త నాగార్జునరెడ్డి రాజకీయాల్లో ఉండడం, నేను ఉద్యోగం చేస్తే కుటుంబానికి ఆసరగా ఉంటామని అత్తా, మామల కోరుకునేవారు. లా పట్టా పొందినప్పుడు, టైప్ లోయర్, హైయర్ పూర్తి చేసినప్పుడు మల్లు స్వరాజ్యం చాలా సంతోషపడింది.ఆమె ధైర్యం, గంభీరత్వం మాకు స్ఫూర్తి రాజకీయ కుటుంబం నుంచి రాకున్నా అత్తా,మామల ఇంటికి వచ్చిన తర్వాతే రాజకీయ ప్రభావం నాపై పడింది. దీనికి తోడు మల్లు నాగార్జునరెడ్డి ప్రోత్సహించేవారు. ఇంట్లో కుటుంబం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండేదాణ్ణి. వృధా ఖర్చులు చేయవద్దని అత్తమ్మ చెప్పేవారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం పని చేయాలని తపన ఉండాలని చెప్పేవారు. ఆమె ధైర్యం, గంభీరత్వమే మాకు స్ఫూర్తిగా నిలిచింది. వృద్ధాప్యం వచ్చినా పుస్తకాలు చదివేవారు. బయటి నుంచి పుస్తకాలు తెమ్మనిచెప్పేవారు. నాకు ఆమె స్నేహితురాలిగా, రాజకీయనాయకురాలిగా గంభీరత్వంతో ఉండేది. మామామ వెంటనర్సింహారెడ్డి కూడా చాలామంచిగా ఉండేవారు. 12 ఏళ్లు యన బాగోగులు చూడా. మల్లు స్వరాజ్యం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరితే అక్కడ సపర్యాలు చేశా. చనిపోయిన తర్వాత తన దేహం సైతం ఉపయోగపడాలని చెప్పడంతో నల్లగొండలోని మెడికల్ కళాశాలకు పార్థివదేహాన్ని ఇచ్చేశాం.

# అరకొర వసతుల మధ్య వైద్యం

**మోటకొండూరు, నవభూమి:** గ్రామస్థాయిలో పేద ప్రజల అనారోగ్య సమస్యలను, తీర్చిదిద్దేందుకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు (పల్లె దవాఖాన, ఆయుష్మాన భారత హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్) లకు సొంత గూడు కరువైంది. అద్దె భవనాల్లో చాలీ చాలని వసతుల నడుమ ఉప కేంద్రాలను నడుపుతున్నారు. మండలంలో ఒక సెంటర్‌కు మాత్రమే సొంత భవనం ఉంది. అది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో గ్రామీణప్రాంత ప్రజలకు, గర్భిణులకు, బాలింతలకు వైద్య సేవాలు అందని ద్రాక్షల మిగిలి పోతున్నాయి. రోగులకు వైద్య సేవలు అందించేందుకు ఉండాల్సిన వసతి లేకపోవడంతో వైద్య సిబ్బందికి కుడా అవస్థలు తప్పడం లేదు. మండలంలో నాలుగు ఉప కేం ద్రాలు ఉన్నాయి. అందులో మూడు పల్లె దవాఖాన, ఆయూష్మాన భారత హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లు, ఒకటి సబ్ సెంటర్ ఉన్నాయి. వీటికి పక్క భవనాలు నిర్మించేందుకు ఏడాది క్రితం టెండర్లను పూర్తిచేసి చాడ, నాంచారిపేట గ్రామాల్లో ఉప కేంద్రాలకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపనలు సైతం చేశారు. ఒక్కో భవన నిర్మణానికి రూ. 20లక్షలు మంజూరయ్యాయి. కానీ సబ్ సెంటర్ నిర్మాణ పనులు ఏడాది దాటిన గుంతల దశలోనే ఆగిపోయిన పట్టించుకునే నాథుడు కరువయ్యాడని మండల ప్రజలు వాపోతున్నారు. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ నిధులు లేకపోవడంతోనే పనులను నిలిపివేసినట్లు తెలిపారు.

# బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తు మిఠాయిల పంపిణి చేసిన బీసీ నేతలు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** బీసీలకు విద్యా,ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వేంకటేశ్వర్లు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేస్తు పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టం బీసీల మొదటి పోరాట విజయమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్, ముదిరాజ్, నక్క నాగరాజ్, శంకర్, చందు, రవి, సిద్దు, గోపి, కిషోర్, శివ, మున్నా, మహేందర్, నవీన్, వెంకటేష్, దిలీప్, సాయి పాల్గొన్నారు

# అసెంబ్లీలో బిసి బిల్లు ఆమోదించినందుకు ప్రజా ప్రతినిధులకు బిసి జెఏసి ప్రత్యేక ధన్యవాదాలు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవనంలో బుధవారం బీసీ జేఏసీ నేతలు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా బిసి జెఏసి కోల సైదులు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలకై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీలు రిజర్వేషన్ పార్లమెంటు ఉభయ సభల్లో కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని, న్యాయ పరిధిలో ఎటువంటి అవరోధాలు లేకుండా బీసీల పట్ల చిత్తశుద్ధితో ఆ బిల్లును ఆమోదం తెలిపి అమలు చేయాలని కోరారు. బీసీల పట్ల రాజకీయాల పేరిట రిజర్వేషన్లను తప్పుదోవ పట్టిస్తే భవిష్యత్తులో బీసీలు బహుజన రాజ్యాధికారం కోసం పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేయవలసి ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పెద్ది శ్రీనివాస్ గౌడ్, దాసరాజు జయరాజు, సత్యనారాయణ,లింగంపల్లి చిరంజీవి, మహేష్ గౌడ్, గంధం సైదులు, ఈశ్వర చారి, చెమట ఎర్రయ్య,జానకి రాము, రామకృష్ణంరాజు, పోగుల సైదుల నాయకులు పాల్గొన్నారు.




# శ్రీనిధి నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

## కమీషనర్ యూసుఫ్, జడ్ఎం కిషోర్, ఆర్ఎం శ్రీలేఖ





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** శ్రీనిధి నిధులు రిసోర్స్ పర్సన్స్, ఇంకెవరైనా వాడుకుంటే క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ శ్రీనిధి జడ్ఎం. అనంత కిషోర్ ఆర్ఎం బి శ్రీలేఖ హెచ్చరించారు. బుధవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం మీటింగ్ హాలులో పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా)రిసోర్స్ పర్సన్స్ సమావేశం లో వారు మాట్లాడుతూ మెప్మా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు రిసోర్స్ పర్సన్స్ శ్రీనిధి బకాయిల విషయంలో ఈనెల 31 లోగా పూర్తిగా చెల్లించాలని అన్నారు. స్వయం సే సమృద్ధి పనులు పూర్తి చేయాలని, డాటా సేకరణ పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ ఆస్తిపన్ను ఎల్ఆర్ఎస్ ఈనెల 31లోపు 100శాతం వసూలు చేయాలని అన్నారు అదేవిధంగా ఇచ్చిన కొత్త సంఘాలు ఖచ్చితంగా టార్గెట్ పూర్తి చేయాలని అన్నారు. శ్రీనిధి నుంచి ఇప్పటివరకు16.84 కోట్లు రుణాలు ఇవ్వగా 2.72 అందులో కోట్లు పెండింగ్లో బకాయి ఉన్నాయన్నారు. సమావేశంలో మెప్మా టిఎంసి పి.బక్కయ్య సిఓ వెంకటేశ్వర్లు సతీష్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు .

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలి

## డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రవినాయక్ కోరారు. బుధవారం మిర్యాలగూడలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్ అధ్యక్షతన అందరికి సమాన విద్యా ఉపాధికై అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ఆయన మాట్లాడుతూ ఆనాడు భగత్ సింగ్ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యంతో అందరికీ విద్య, అందరికీ ఉపాధి కొరకు పోరాడి నూనూగు మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందించడంలో విఫలమవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు మెస్ కాస్మోటిక్స్ చార్జీలు స్కాలర్షిప్ బకాయిలు, సంక్షేమ హాస్టల్ లకు సొంత భవనాలు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు కాలేజీలు స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల హామీలో భాగంగా యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు.వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెమినార్ లో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ముడావత్ జగన్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న, ఇందు పాల్గొన్నారు.




# విద్యుతాఘాతానికి గురై ఒకరు మృతి: మరొకరికి గాయాలు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామ శివారు లోని ఆర్ఎస్ గోదాము సమీపంలో బుధవారం విద్యుతాఘాతానికి గురై గోడౌన్ పర్యవేక్షకుడు చింతపల్లి పవన్ కళ్యాణ్(19) మరణించగా పూజ దుర్గ (21)గాయపడ్డాడు.మరణించిన వ్యక్తి, గాయపడిన వ్యక్తి ఆర్ఎస్ గౌడౌన్లో పనిచేస్తున్న సమయంలో మధ్యాహ్నం ఒంటి గంట నుండి 1.30 గంటల సమయంలో క్రికెట్ ఆడటానికి ఇద్దరూ కాంపౌండ్ గోడ దూకడానికి ప్రయత్నించారు, ఆ సమయంలో మృతుడు గోడపైకి ఎక్కి ఒక చెట్టును పట్టుకున్నాడు. గోడ పైభాగంలో 33 కెవి విద్యుత్ సరఫరా జరుగుతోంది, ఆ చెట్టు కండక్టర్ కేబుల్కు తగిలి విద్యుతాఘాతానికి గురై అక్కడికక్కడే మరణించాడు.గాయపడిన మరొక వ్యక్తికి కూడా విద్యుతాఘాతానికి గురి కాగా మెరుగైన చికిత్స కోసం అతన్ని నల్గొండకు తరలించారు. చింతపల్లి కృష్ణా పిటిషన్ పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మృతదేహన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టెమ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఆసరాగా ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మిర్యాలగూడ పట్టణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి బాధితులకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం లాంటివని వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ, బల్గూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ ఎలా సాధ్యం

## మాల మహానాడు నూతన జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 19:-** వర్గీకరణ జాతీయ సమస్య అని రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ ఎలా సాధ్యపడుతుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ ప్రశ్నించారు.బుధవారం లక్ష్మీ కళ్యాణ మండపంలో జరిగిన మాల మహానాడు ఆత్మ గౌరవ సభలో జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల పార్టీల మాటలను నమ్మవద్దని ఐక్యంగా ఉన్న దళితులలో పిచ్చి పెట్టేందుకు వర్గీకరణ మొదలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 341 16 (4) లను సవరించాలంటే పార్లమెంట్లో ప్రత్యేక తీర్మానం చేయాలని సూచించారు. ఆ బిల్లును దేశంలోని సగం రాష్ట్రాలు. ఉభయసభలు ఆమోదిస్తేనే బిల్లు పార్లమెంట్లో పాసవుతుందన్నారు. ఐకమత్యంగా ఉన్నప్పుడే మాలల అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మాల మానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.